18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 21 మార్చి 2025
పేజీలు : 8

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 20)ఃవికారాబాద్ పట్టణంలోని మధు కాలనీ మదర్సాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వికారాబాద్ పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు కరీం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముందుగా ప్రార్థనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి గురువారం ఉపవాస దీక్షను విరమింపచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

## 10 పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లాలో 69 సెంటర్లు , 12903 మంది విద్యార్థులు
- ఫ్లయింగ్ స్క్వాడ్స్ 10.. సెట్టింగ్ స్క్వాడ్స్ 69.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20)ఃపదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 69 కేంద్రాల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,903 మిగతా 3లో

## ఏళ్ల నాటి కల...సాకారమైన వేళ

- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు నిధుల కేటాయింపు
- ఆనందంలో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 20): షాద్‌నగర్ నియోజకవర్గ రైతులతో పాటుగా రంగారెడ్డి, పాలమూరు జిల్లా ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కళ సాకారం అవుతున్న సందర్భం ఆసన్నమైందని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో ప్రజలందరు సంతోషంగా ఉన్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపలి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గత ముఖ్యమంత్రి కేసిఆర్ షాద్‌నగర్ ముఖ్య కూడాలిలో కుర్చీ వేసుకుని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని తుంగలో తోక్కాడన్నారు. ప్రజల ఆకాంక్షను, రిజర్వాయర్ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటు కోసం రు.266 కోట్లను కేటాయించిందన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం ప్రతి పక్ష హోదాలో కాంగ్రెస్ నాయకులు పోరాటాలు చేస్తే అక్రమ కేసులు బనాయించి బీఆర్ఎస్ కాలం వెల్లదీసిందన్నారు. పాదయాత్ర ద్వారా స్థానిక పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకుని లక్ష్మీదేవిపల్లి ఆవశ్యకత గురించి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో సీఎం ఈ రిజర్వాయర్‌కు పచ్చజెండా ఊపారన్నారు. మిగతా 2లో

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సహకారంతో వికలాంగులకు చేయూత



మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సహకారంతో వికలాంగులకు చేయూత

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వికలాంగులకి ట్రై సైకిల్ బహుకరించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గడ్డమీది రేఖా లక్ష్మణ్ ముద్రాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వికలాంగులకు ట్రై సైకిళ్లను బహుకరించి వారికి చేయూత నిలిచారు. జీ.సోని వికలాంగురాలు తోపాటు మీగతా వికలాంగులు సబితా ఇంద్రారెడ్డికి రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సిద్ధల లావణ్య బీరప్ప, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , జనరల్ సెక్రెటరీ , కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపి యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజు, నాయకులు అవినాష్ , సంరెడ్డి వెంకటరెడ్డి ,వీరారెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అనుమతులు గోరంత.. తరలింపు కొండంత

- అధికారుల కను సైగల్లో అక్రమ ఇసుక దందా !
- ఇసుక మాఫియాతో బొంరాస్పేట్ రెవెన్యూ అధికారులు కుమ్మక్కు
- అడిగే వారు లేరని చెలరేగిపోతున్న ఇసుక మాఫియా!



దుప్‌చర్ల-ముద్దాయిపేట మార్గంలో రోడ్డు పక్కన డంపు చేస్తున్న ఇసుక

బొంరాస్‌పేట్, మార్చి 20 (మేజర్‌న్యూస్): అనుమతులు గోరంత.. తరలింపు కొండంత అనే చందంగా బొంరాస్‌పేట్ మండలంలో అక్రమ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇసుక మాఫీయా చెలరేగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టగా.. మిగతా 3లో

## మాసాబ్ చెరువు ఆక్రమణలపై కదిలిన అధికార యంత్రాంగం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 20) : రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మాసాబ్ చెరువు ఆక్రమణలపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అసెంబ్లీ లో చర్చించిన అంశం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.మాసబ్ చెరువు క్రమణలకు గురి కావడంతో చెరువు పరిరక్షణకు అధికారులు చర్యలు చేపట్టాలని అసెంబ్లీలో మల్ రెడ్డి రంగారెడ్డి చర్చించడంతో గురువారం హైడ్రా అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.మాసబ్ చెరువును సందర్శించిన హైడ్రా అధికారులు బాచిరెడ్డి, తిరుమలేష్, ఇరిగేషన్ డి.ఈ చెన్నకేశవరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య సర్వేనెంబర్ 137లో మిగతా 2లో

# దేశానికి ఆదర్శంగా నిలిచిన రిజర్వేషన్ బిల్లు

### ★సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి20):దేశానికి ఆదర్శంగా నిలిచిన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు, రాజీవ్ యువ వికాసం మూడు కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని కిచ్చెన్న అన్నారు.గురువారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ..అణగారిన వర్గాలను అన్ని రంగాల్లో రాణించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ, బీసీ 42శాతం రిజర్వేషన్ల బిల్లులకు చట్టబద్ధత కల్పించారని కొనియాడారు.ఉన్నత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఒక్క అగ్రవర్ణాలే కాకుండా అన్ని వర్గాలు రాణించేలా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పుతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం తరపున సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కేఎల్ఆర్ బీసీలకు రాజకీయాల్లోనూ 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు.దేశానికి ఆదర్శంగా నిలిచిన ఈ రెండు బిల్లులు కేంద్రం ఆమోదించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్,వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల నాటి కల...సాకారమైన వేళ

**మొదటిపేజీ తరువాయి...** ఈ రిజర్వాయర్ సాధనలో ప్రజా సంఘాలతో పాటు మీడియా కృషి ఎంతో ఉందన్నారు. ఈ ప్రాంతానికి సాగునీటి సమస్య తీర్చేందుకు చేసిన తన ప్రయత్నం నేటికి ఫలించిందన్నారు

**పశువీర్య గణాభివృద్ధికి రు. 21 కోట్లు**

ఫరూఖ్‌నగర మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామ శివారులో ఏర్పాటైన ఘనీకృత పశు వీర్య ఉత్పత్తి కేంద్రాన్ని పూర్తి స్తాయిలో వినియోగంలోనికి తెచ్చేందుకు ప్రభుత్వం రు.21 కోట్ల నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పశువీర్య ఉత్పత్తి కేంద్రం ఏర్పాటయినా పూర్తి స్థాయిలో దానిని వాడుకలోనికి తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో మల్లు బట్టివిక్రమార్కకు ఈ విషయమై వినతి పత్రం సమర్పించడం జరిగిందని, ఆ మేరరకు ఆయయన స్పందించి నిధుల కేటాయింపు చేయడం పట్ల ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ బాబర్ అలీఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, నాయకులు రఘు, కొంకళ్ల చెన్నయ్య, ఇబ్రాహిం, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడుల నిబంధన అతిక్రమిస్తే చర్యలు తప్పవు - ఎంఈఓ పాండు

ఆమనగల్లుమేజర్ న్యూస్ (మార్చ్ 20)ఆమనగల్లు మండల పరిధిలో ప్రభుత్వ అదేశాల మేరకు ఒంటి పూట బడుల నిబంధనలను ప్రవేట్ పాఠశాలలు పాటించడం లేదని నిబంధన అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఎంఈఓ పాండు హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూటబడుల నిబంధనలు పాటించకుండా పూర్తిస్థాయిలో పాఠశాలల ను నిర్వహిస్తున్నారని పలు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుండి మౌఖిక ఫిర్యాదులు అందిన నేపథ్యం లో ఆయన గురువారం మండలము లోని అన్ని ప్రవేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాలా పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఒంటి పూట బడులు నిర్వహించడం లేదని గమనించిన ఆయన పాఠశాలల యాజమాన్యాల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుండి 12:30 గంటల వరకు మాత్రమే పాఠశాలలు నిర్వహించాలని, నిబంధనలను పాటించని పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హెచ్చరించారు.



### రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ ను కలిసిన మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 20) బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని శంకర్పల్లి మండలం బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. గురువారం రోజున బిజెపి పార్టీ నూతనంగా నియమించిన రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో కిందిస్థాయి నుంచి కష్టపడే ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు నందు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదర భావానికి ప్రతీక



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 20) ఇఫ్తార్ విందులు సోదర భావానికి ప్రతీక అని శంకర్పల్లి మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉపవాసం ఉంటారని అన్నారు. భారతదేశంలో హిందూ, ముస్లిం లు సోదర భావంతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకలి గణేష్, గణేష్ రెడ్డి, యాదగిరి రెడ్డి, జంగయ్య, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన ఆమనగల్లు తై బజార్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 20) ఆమనగల్లు మున్సిపాలిటీ తైబజార్ వేలం 34 లక్షల రికార్డు ధర పలికినది. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమీషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైబజార్ వేలంపాటలో 31 మంది పాల్గొనగా అత్యధికంగా 34 లక్షల వేలంపాట పాడి పట్టణానికి చెందిన దేనికి జెనిగల గిరి యాదవ్ టెండర్ ను దక్కించుకున్నారు. అదేవిధంగా చికెన్ వ్యర్థాల సేకరణకు నిర్వహించిన వేలంలో 4.91 లక్షలకు పట్టణానికి చెందిన మానుపాటి నరసింహ వేలాన్ని దక్కించుకున్నారు. గత సంవత్సరం 13. 05 లక్షలు ధర పలికిన తైబజార్ ఈ సంవత్సరం రికార్డు ధర పలకడం పట్ల అధికారులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తై బజార్ రికార్డ్ ధరపాలకడంతో మున్సిపాలిటీకి అదనపు ఆదాయం లభించిందని కమిషనర్ తెలిపారు.

# పేద ప్రజల కోసమే ఇఫ్తార్ విందులు: అక్బరుద్దీన్ ఓవైసీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 20):రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మానవత్వంతో ఉండి ఇఫ్తార్ విందులు పేద ప్రజలకు అందించాలని పాతబస్తీ ఎంఐఎం ఎమ్మెల్యే అక్కరుద్దీన్ ఓవైసీ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ ఫ్రూట్ మార్కెట్ లో అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జ్ అహ్మద్ బిన్ సాలే సాది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ధనికులు పేద మధ్యతరగతి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు అందించాలని కోరారు. 30 రోజులు ఎంతో కఠినంగా నియమనిష్టలతో ఉపవాస దీక్షలు ఉండి అల్లాను ప్రార్థించి ఉపవాస దీక్షలు విరమించిన పేదలకు తమ వంతు సహాయంగా ధనికులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి పేదలకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, జల్ పల్లి మున్సిపాలిటీ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ హసన్ షా, అహ్మద్ ఖాన్, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గిరిజన కార్పొరేటర్‌కు వేంటనే క్షమాపణ చెప్పాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి20): హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎల్బీ నగర్ ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని మహేశ్వరం మండల గిరిజన నాయకులు డిమాండ్ చేశారు.గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక గిరిజన మహిళ కార్పొరేటర్‌కు వేను వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఆంధ్య నాయక్, కృష్ణ నాయక్, రాజు నాయక్,పాండు నాయక్, గోపాల్ నాయక్, దస్రు నాయక్, రవి నాయక్, సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 20) ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువులో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతునికి 30 - 35 సంవత్సరాల వయస్సు ఉంటుందని, వంటిపై కాఫీ కలర్ షర్టు, బ్లూ కలర్ జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడని ఆయన వివరించారు. ఆచూకీ లభిస్తే ఆమనగల్లు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. శవాన్ని కల్వకుర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మాసాబ్ చెరువు ఆక్రమణలపై కదిలిన అధికార యంత్రాంగం

**మొదటిపేజీ తరువాయి...**

పెద్ద ఎత్తున చెరువు లో పూడ్చిన బండరాలను ,మట్టిని జేసీబీ ల సహాయంతో తొలగించారు.ఈ కార్య క్రమంలో ఇరిగేషన్ ఏ.ఈ వంశీధర్ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు.



# అనుమతులు గోరంత.. తరలింపు కొండంత


దుప్చర్ల గ్రామ శివారులోని స్మశాన వాటిక దగ్గర డంపు చేసిన ఇసుక

*మొదటిపేజీ తరువాయి...*

బొంరాస్‌పేట్ మండలంలో మాత్రం అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినా... ఆదేశాలను బేఖాతరు చేస్తూ స్థానిక రెవెన్యూ అధికారులు ఇసుక మాఫీయాతో చేతులు కలిపి అవేమి తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలంలోని దుప్చర్లలో యథేచ్ఛగా అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది.

ఇసుక డంపుల నిల్వతో రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఇసుక తరలింపుకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ఇసుక వ్యాపారులు అనుమతి పేరుతో మరో ప్రాంతంలో ఇసుక డంపుల నిల్వతో రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇసుకను తరలించాల్సి ఉంటుంది. ఒక్కో ట్రాక్టర్ ఒకటి చొప్పున రోజుకు 10 ట్రాక్టర్‌ల ఇసుకను తరలించాలనే అనుమతులు ఉన్నాయి. కానీ స్థానిక రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఒక్కోక్క ట్రాక్టర్ 4 నుంచి 6 ట్రిప్పుల వరకు మొత్తం 10 ట్రాక్టర్‌లు 40 నుంచి 60 ట్రిప్పుల వరకు ఇసుకను దుప్చర్ల గ్రామంలోని స్మశాన వాటిక పక్కన, దుప్చర్ల-ముద్దాయిపేట కు వెళ్లే రోడ్డు మార్గంలో, గ్రామంలోని ఓ ఇంటి దగ్గర సైతం ఇసుక డంపుల నిల్వతో అనుమతులు పొందిన చౌదర్‌పల్లికి కాకుండా అక్రమ దందాకు తెరలేపారు. డంపులు చేసి నిల్వ చేసిన ఇసుకను అర్ధరాత్రి జేసీబీతో టిప్పర్‌లలో లోడ్ చేసి పరిగి, వికారాబాద్, మన్నెగూడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా కొనసాగుతున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నార నే ఆరోపణలు వెలువుడుతున్నాయి.

గ్రామానికి చెందిన కొంద రు యువకులు అక్రమ ఇసుక తరలింపుపై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినా నామమాత్రంగా అక్కడికి వెళ్లి రావడమే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇసుక తర లింపుకు అడ్డు అదుపు లేకుం డా పోయింది. అధికారుల అండతో ఇసుక మాఫీయా రెచ్చిపో తూ తమ పని కానిస్తున్నారు. యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా కొనసాగుతున్నా అధికా రులు పట్టించుకోక పోవడంతో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో సొంత నియోజకవర్గానికి చెడ్డ పేరు వస్తుందనే విమర్శలు వెలుడుతున్నాయి.


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR :: BOMRASPET MANDAL.

Proc.No. B/459/2025, Dt: 19-03-2025.

PERMISSION FOR SAND

Sub: SAND – PRSD Kodangal – Vikarabad District – Tandur Division – Bomraspet Mandal – Construction of ZPHS School Building at Chowderpally Village, Bomraspet Mandal, Vikarabad District Requirement of Sand 240-00Cum - Accord Permission –Req – Issued Reg.

Ref: 1. A/o. The Assistant Engineer, MPP, Bomraspet, Dt: 31-01-2025.
2. The Collector, Vikarabad District Marginal endorsement on Dt:31-1-25.

This is to certify that as per the request of The Assistant Engineer, MPP, Bomraspet required sand for Construction of ZPHS School Building at Chowderpally Village, Bomraspetg Mandal, Vikarabad District.

The permission of sand of (10) Tractors is issued from Dupcherla Check dam to Dupcherla Village, Muddaipet, Bomraspet, Thunkimetla, Chowderpalli, Village Bomraspet Mandal, for Construction of ZPHS School Building at Chowderpally Village, Bomraspetg Mandal, Vikarabad District, on Dt: 20-03-2025 (10 tractors One trip only), timings: 9.00 AM to 6.00Pm, (20-03-2025 out of 240.00 Cum).

Vehicle Details:

| Sl. No. | Name of the Driver | Tractor No. | Trolley No. | Trips per day |
|---|---|---|---|---|
| 1. | Sri.Anavoni Babaiah S/o.Ramaiah, | TS 34 H3165 | TS 34 H 9491 | 20-03-2025, (10 tractors One trip only), Timings: 9.00AM to 6.00PM, (1 day 30 - Cum). |
| 2. | Sri.Krishanaiah Anavoni S/o.Ramaiah, | TS 34 K 7129 | AP 07 G 1513 | |
| 3. | Sri. Ananthamma W/o. Ramulu, | TS 34 TB 3431 | TS 34 TB 3430 | |
| 4. | Sri.M.Narsamma W/o. Hanmappa | TS 34 TB 1852 | TS 34 TB 1853 | |
| 5. | Sri. P.Satyanarayana | AP 28 DG 1209 | TS 18 T 0196 | |
| 6. | Sri. Bantu Ramulu S/o. Ashappa | TG 34 A 3990 | TS 34 K 1153 | |
| 7. | Sri.Shirisha Anavoni | TS 34 H 9107 | AP 28 TE 9509 | |
| 8. | Sri.Maisani Archana W/o. M.Narsimulu | TS 06 ASTR 8649 | TS 34 TA 4100 | |
| 9. | Sri. D.Hanmanthu S/o. Bichappa | TS34 TB 1319 | TS 34 TB 1322 | |
| 10. | Sri.Mahender Reddy | TS 34 G 5143 | TS 34 TB 3347 | |

Tahsildar, 19/03/25
Bomraspet Mandal
TAHSILDAR
Bomraspet Mandal

To,
The Individual
Copy to the Sub Inspector of Police of Bomraspet Mandal.
Copy to the Circular Inspector, Kodangal

ఇసుక తరలింపుకు రెవెన్యూ అధికారుల నుంచి పొందిన అనుమతి పత్రం

**అక్రమ ఇసుక తరలింపుపై తహసీల్దార్ వివరణ...**
**పద్మావతి, బొంరాస్‌పేట్ తహసీల్దార్**



బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనుల కోసం ఇసుక తరలింపుకు రోజుకు ఒక్కో ట్రాక్టర్ చొప్పున 10 ట్రాక్టర్‌లకు అనుమతులు ఇచ్చాం. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు పొందితే అక్కడే ఇసుకను తరలించాల్సి ఉంటుంది. అలా కాకుండా మరో ప్రాంతానికి తరలించడం కానీ, అనుమతుల పేరుతో ఇసుక డంపులు నిల్వ చేస్తే వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటాం.

# దంపతుల దారుణహత్య కేసులో నింధితులకు జీవిత ఖైదు...

**● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20): దంపతుల దారుణ హత్యా కేసులోని నిందితులకు జీవిత ఖైదు, ఒక్కోక్కరికి రెండు వేల రూపాయల జరిమానా, జరిమానా కట్టకపోతే సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం తీర్పు ఇచ్చారని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. ఎస్పి నారాయణరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధారూర్ మండలంలోని నాగసముందర్ గ్రామంలో 2012వ సంవత్సరం అక్టోబర్ 6వ తేదీన చౌట వెంకటేశం తన అమ్మతో చౌట మల్లేశం అక్రమ సంబంధం పెట్టుకున్నాడని హత్య చేసి జైలుకు వెళ్లాడు. అప్పటి నుంచి చౌట మల్లేశం బంధువులు చౌట వెంకటేశం కుటుంబంపై కక్ష్య కట్టారు. 2012వ సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన చౌట బాలప్ప ఇంటి గోళ్లెం తీసి చూడగా తల్లిదండ్రులు (చిన్న నర్సిహులు, అంజమ్మ) రక్తం మడుగులో చనిపోయి ఉన్నారు. స్పృహ కోల్పోయి ఉన్న అక్క బాలమణిని బాలప్ప ఏమైందని అడుగగా, పాత కక్షలను మనసులో పెట్టుకుని అమ్మ నాన్న (భార్యభర్తలు చిన్న నర్సింహులు, అంజమ్మ)లు ఇంట్లో ఉండగా పథకం ప్రకారం బందెప్ప మరో ఆరుగురితో కలిసి గొడ్డళ్లు, వేట కోడవళ్లు ఇతర ఆయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసి చంపారని తెలిపింది. అడ్డుగా వెళ్లిన తనపై కూడా దాడి చేస్తే స్పృహా కోల్పోయినట్లు తెలిపింది. ఈ మేరకు ఎస్‌హెచ్‌ఓ మొదటి ఐఓ రమేశ్ నిందితులపైనా సెక్షన్లు 147,148,302,307 ఆర్/డబ్ల్యు149 ఐపిసి క్రింద హత్య, హత్యాయత్నం, మరుణ ఆయుధాలతో అల్లర్లు, హింసా క్రింద కేసు నమోదు చేశారని చెప్పారు. అనంతరం రెండవ ఐఓగా అప్పటి ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ లచ్చి రామ్, మూడవ ఐఓ విజయ్ లాల ఇట్టి కేసులో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా, అట్టి కేసు వివరాలను పరిశీలించి వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం నిందితులు ఎ2)చౌట లక్ష్మి, ఎ3)కుర్వ గోపాల్, ఎ5) కుర్వ అంజయ్య, ఎ6)చౌట పెంటమ్మ ఎ7) కుర్వ లక్ష్మి లకు జీవిత ఖైదు, ఒక్కోకరికి 2,000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 2000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. అదేవిధం గా ఫిర్యాదుదారుని అక్క బాలా మణి పైన హత్యాయత్నంకు 307 ఐపిసిసెక్షన్ క్రింద నింది తులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1000 రూపా యల జరిమానా విధించడం జరిగిందని,1000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక్కోకరికి 1 సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ఈ కేసులో ఎ1 గా ఉన్న చౌటు బందెప్ప, ఎ4 సంగం నర్సింహులు మృతి చెందారు. ఈ కేసులో సమర్ధవంతంగా పని చేసిన అధికారులను జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి అభినందించారు.



# విజయీభవ

**● నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ● విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం పరీక్ష హాల్లోకి ● పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ● పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ల నిషేధం ● మేడ్చల్ మండలంలో 11 పరీక్షా కేంద్రాలు ● హాజరు కానున్న 662 మంది విద్యార్థులు ● వచ్చే నెల 4 వరకు పరీక్షలు**





**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 20)** : పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టం. పదవ తరగతిలో సాధించే మార్కులు, సబ్జెక్టు నైపుణ్యం భవితకు పునాదిగా నిలుస్తాయి. అలాకాకుండా పదో తరగతి తప్పితే చిన్నతనంలోనే కుటుంబ బాధ్యతలు నెత్తిన పడతాయి. ఏ కూలికో నాలికో వెళితే రోజుకు ఐదువందలో వెయ్యి రూపాయలో సంపాదించవచ్చు. ఎంతో కొంత డబ్బు చేతిలో ఆడుతుండడంతో కొంతమంది చెడు సహవాసాలకు లోనై వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదముంది. అదే పదో తరగతి పాసైతే కనీసం ఏదైనా ప్రైవేటు. ఉద్యోగమైనా సంపాదించుకోవచ్చు లేదా ఏదైనా స్వయం ఉపాధి అయినా పొందేందుకు అవకాశం ఉంటుంది. పదవ తరగతి సబ్జెక్టుల్లో పొందే మార్కుల ఆధారంగా భవిష్యత్తులో చేరాల్సిన ఐఐటి, ల్యాబ్ టెక్నీషియన్, పోలీటెక్నిక్, నర్సింగ్, పారామెడికల్ వంటి అనేక కోర్సులపై ఒక స్పష్టత వస్తుంది. ఇంతటి కీలకమైనది పదవ తరగతి. పదవ తరగతిలో మంచి మార్కులు జీపీఏ సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయాలి. పాఠ్యపుస్తకాల అభ్యసనంతో పాటు ఆలోచనను సొంతం చేసుకోవాలి. చదివే ప్రతి అంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవడంతో పాటు ఆయా సబ్జెక్ట్ అంశాలపై పటు సాధించి పరీక్షలు రాయాలని నిపుణులు పేర్కొంటున్నారు.

**ఏర్పాట్లు పూర్తిచేసిన మండల యంత్రాంగం :**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు మండల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభమై వచ్చే నెల 4వ తేది వరకు జరగనున్నాయి. గతంలో పరీక్షలు ప్రతిరోజూ జరిగేవి ప్రస్తుతం ఆయా తేదీలలో నిర్వహించే పరీక్షల మధ్య ఒకరోజు సెలవు (గ్యాప్) ఇవ్వడం ద్వారా విద్యార్థి తరువాత రాసే పరీక్షకు సిద్ధమయ్యేందుకు సమయం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ప్రణాళిక రూపొందించింది. తద్వారా విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచే అవకాశం ఉంది. విద్యార్థులను పరీక్షా హాల్లోకి ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకూ మాత్రమే అనుమతిస్తారు. ఆ తర్వాత ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షకు అనుమతించరు.

**విషయం అర్థమయ్యేలా రాత అందంగా ఉండాలి:**

సమకాలీన అంశాలపై అవగాహన అవసరం. ముఖ్యమై చాప్టర్లను వెయిటేజి ఆధారంగా పరిశీలించాలి. అత్యధిక వెయిటేజి ఉండే అంశాలపై దృష్టి సారించాలి. ప్రతి అంశాన్ని సొంతంగా విశ్లేషించే విధంగా ప్రాక్టీసు చెయ్యాలి. చదువుతో పాటు రాతపై పట్టు సాధిస్తేనే పదికి పది సాధించే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకూ చదివింది ఒక ఎత్తయితే పరీక్షలు రాయడం ఒక ఎత్తు. పరీక్షలకు భయపడకుండా పక్కా ప్రణాళిక ప్రకారం చదివితే పాసవడమే కాకుండా పదికి పది జీపీఏ సాధించవచ్చని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

# 10 పరీక్షలకు సర్వం సిద్ధం

*మొదటిపేజీ తరువాయి...*

విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందులో 6453 మంది బాలికలు ఉండగా 6450 మంది బాలురు ఉన్నారు.ఒక్క సైన్స్ పరీక్షలు తప్ప మిగిలినవి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయి.సైన్స్ సబ్జెక్టును భౌతిక, రసాయన శాస్త్రాలుగా మార్చి వాటిని వేర్వేరు రోజుల్లో నిర్వహించాలని నిర్ణయించడంతో.. ఆ రెండు పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతాయి.

ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తాయి. 3, 4 తేదీల్లో ఓరియంటల్ సబ్జె క్టుల పరీక్షలు జరుగుతాయి. గత ఏడాది వరకు గ్రేడింగ్ విధానం ఉండేది. ఇటీవల దాన్ని తొలగించి మార్కుల విధానం తీసుకొస్తామని ప్రభుత్వ జీవో జారీ చేసిన విషయం విదితమే. ఈ సంవత్సరానికి ఇంటర్నల్ మార్కులు (ఒక్కో సబ్జెక్టుకు 20) యథాతథంగా ఉంటాయి. గ్రేడింగ్ లేకపోవడంతో ఈ సారి మార్కుల పోటీ మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. పదో తరగతి పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకుఅధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిఘా నీడలో పరీక్షలు జరగనున్నాయి. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్,69 మందిసిట్టింగ్ స్క్వాడ్ను ఏర్పాటు చేశారు.

69 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 732 మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించారు.పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో ఒత్తిడికి గురికాకుండా పరీక్ష సమయానికి కనీసం గంటముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉదయం 9.35 గంటలకు గేట్లు మూసివే యనున్నారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేసేలా చర్యలు తీసుకుంటున్నారు.విద్యార్థులను సకాలంలో పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కంట్రోల్ రూమ్ యొక్క ఫోన్ నెంబర్: 08416 235245. కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోగలరు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు




- పూర్తి ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంఈవో నర్సింహ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 20): నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగుతాయి. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి, అయితే 9:30 తర్వాత ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతిస్తారు.

★కందుకూరులో 4 పరీక్ష కేంద్రాలు 915 విద్యార్థులు:-

కందుకూరు మండంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల,ఎస్టీ సంక్షేమ గురుకుల పాఠశాల,బీసీ గురుకుల పాఠశాలల 791 మంది,ప్రైవేట్ పాఠశాలల 124 మంది విద్యార్థులు మొత్తం 915 మంది పరీక్షలు రాయనున్నారు. తెలంగాణ మోడ ల్ స్కూల్ నేదునూరు సెంటర్ 'ఏ' 214 మంది, తెలంగాణ మోడల్ స్కూల్ సెంటర్ 'బి' 174 మంది, కందుకూరులోని బాలుర పాఠశాలలో 120 మది, నోబుల్ హై స్కూల్ 270 మంది 778 విద్యార్థులు కందుకూరు మండంలోని 4 కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారు.

★పరీక్షలకు అన్ని ఏర్పాట్లు ఎంఈవో నర్సింహ

నేటి నుంచి జరుగనున్న పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎంఈవో హెచ్.నర్సింహ తెలిపారు. గురువారం పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను అడిగి తెలుసున్నారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి గురికాంకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాశం వెంకటేష్ గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 20) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లుతో పాటు , వాటికి చట్టబద్దత కల్పించడం సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నోముల గ్రామ శాఖ మాజీ అద్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని నోముల గ్రామంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టడంతో బీసీలకు విద్యా, ఉద్యోగ అవకాశాలతో పాటు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై వెంకటేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని తెలిపారు. బీసీల సంక్షేమం , అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థలో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం శుభపరిణామం అని అన్నారు. బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలంతా విద్యా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా రాణిస్తారన్నారు.

# విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా చూడాలి

- విద్యుత్ అంతరాయంతో రైతుల ఇబ్బందులు
- బీజేపీ నాయకులు కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 20): విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని బీజేపీ నాయకులు కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి గురువారం గురువారం విద్యుత్ ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండల పరిధిలోని గుండాల, రేగడిఘనాపూర్ ఫీడర్ల పరిధి గ్రామాలల్లో క్యారెట్, పూలు, కూరగాయల సాగు అధికంగా ఉంటుందని, ఈ సీజన్‌లో రైతులు ఎక్కువగా క్యారెట్ సాగు చేస్తారన్నారు. క్యారెట్ దిగుబడిలో భాగంగా సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు క్యారెట్ కడగడానికి విద్యుత్‌సరఫరా చాలా అవసరం ఉంటుందన్నారు. గుండాల ఫీడర్ పరిధిలో సాయంత్రం వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సాయంత్రం వేళలో కాకుండా మధ్యాహ్నం వేళల్లో క్యారెట్ కడుగుతూ రైతులు ఎండ దెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. చేవెళ్ల గ్రామ రైతు మల్గారి జనార్దన్‌రెడ్డి ఇటీవల వడదెబ్బతో ఆనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. రైతుల సౌకర్యార్థం, వారి ఇబ్బందులను గుర్తించి సాయంత్రం



5గంటల నుంచి కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. ఈ విషయం డీఈ స్పందిస్తూ రైతుల సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 20):మాడ్గుల మండలం అందుగుల, కూభ్యతాండ గ్రామపంచాయతిల పరిధిలోని రంగనాయకస్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు అందుగుల మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు తెలిపారు. ఈమేరకు హైద్రాబాద్‌లోని తన నివాసంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాషనాయక్, నేనావత్ గోపినాయక్, గ్రామనాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుగుల, కూభ్యతాండలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారని అందుగుల జయలక్ష్మిరాజు వివరించారు.

## ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ




ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 20) ఎంఆర్పీఎస్ పోరాట ఫలితంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు చెప్పారు. శాసనసభలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడానికి స్వాగతిస్తూ వారు గురువారం ఆమనగల్లు పట్టణంలో ని జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణ సంచాలు కాల్చి దండోరా డప్పుల దరువులతో ఆటపాటలతో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ మాట్లాడుతూమందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని చెప్పారు. కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు సాయిలు . మైసయ్య. మల్లేష్. శ్రీరాములు. అరుణ్. కిరణ్. శ్రీశైలం. భీమయ్య. జంగయ్య. గిరి. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ల్యాండ్ పొన్. మరియు మొబైల్ ఫోన్‌ల ఇంటర్ నెట్ కనెక్షన్ తో మళ్లీ పూర్వవైవాన్ని తెస్తుంది



జిల్లేడు-. చౌదరి గూడెం. మేజర్ న్యూస్.( మార్చి. 20):. బి ఎస్ ఎన్ ఎల్ ఫైబర్ సేమ్ లాస్ హై స్పీడ్ ఇంటర్నెట్ తీసుకోండి అని గురువారం నాడు చౌదరి గూడెం మండల కేంద్రము లో షాద్ నగర్ లోని బి ఎస్ ఎన్ ఎల్ అధికారులు మెయిన్ రోడ్ లోని షాపు యజమా ను లతో కలిసి మిరు ఇప్పటినుండి బి ఎస్ ఎన్ ఎల్ నెట్ వర్క్ కనెక్షన్ తీసుకోవాలని ప్రభుత్వం మంచి అపర్లను ఇస్తుందని బి ఎస్ ఎన్ ఎల్ అధికారి కే. సుజాత, ఎస్ ఓ ఈ గారు మండలము లోని షాపు యజమానుల తో 1. బి ఎస్ ఎన్ ఎల్ ఫైబర్ ఇంటర్ నెట్ కనెక్షన్ తో అన్లిమిటెడ్ హైస్పెడ్ ఇంటర్ నెట్ వస్తుంది. 2. ఈ ఇంటర్ నెట్ తో పాటు అన్లిమిటెడ్ ఫోన్ కా లింగ్ సౌకర్యం ఇండియా మొత్తం మాట్లాడవచ్చు అని ఆమె తెలిపారు. ఒక్క నెలకు 499/. ప్లాన్ లో 60 ఎం బి పి ఎస్ స్పీడ్, అన్లిమిటెడ్ కాల్స్ ఇష్టా లేషన్ ఫ్రీ, మరియు ఫైబర్ రూటర్ కూడా ఫ్రిగా అందిస్తున్నాము 4499/, రూపాయలతో.199 రోజులు అన్లిమిటెడ్ వస్తుంది. మరియు టివి చానల్స్ తో పాటు ఓ టీ టీ లు ఉచితంగా లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. కిషన్, జి. అనసూయ, జే టి ఓ, ఏ. రాజేందర్ టి ఐ పి లు పలు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు.

## శ్రీ శారద లక్ష్మీ నరసింహస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రి నగర్ 20వ డివిజన్‌లో శ్రీ మజ్జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి ఆధ్వర్యంలో తేది 20-3-2025 నుండి 23-3-2025 శ్రీ శారదా లక్ష్మి నరసింహస్వామి దేవాలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సహాలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు భాగంగా మంగళ వాయిద్యాలతో దేవతా మూర్తులను మేలుకొలుపుతారు. రెండో రోజున కలిశ పూజతో పూర్వంగా అభిషేకం స్వామివారి దివ్య రథరోహణత్సవం, సుప్రభాత సేవ కార్యక్రమం లో శ్రీమజ్జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారితో పాల్గొన సదురు విశేష అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. బ్రాహ్మశ్రీ బంగారయ్య శర్మ ఆలయాకమిటి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి. రాజేశ్వర్ రెడ్డి సామిరెడ్డి, బి . మధుకర్ రెడ్డి , చల్లా బాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, కృష్ణ, ఆలయాకమిటి వంటేరు నర్సింహ్మా రెడ్డి 20వ డివిజన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశంలో ప్రకృతి సంపదపై మొదటి హక్కు గిరిజనులదే...

● యుపిఎ తెచ్చిన చట్టంతో అత్యధికంగా లబ్ది పొందింది గిరిజనులే.. ● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్,మేజర్ న్యూస్(మార్చి20)ఃయుపిఎ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన నూతన అటవీ చట్టంతో అత్యధికంగా లబ్ది పొందింది గిరిజనులే, 2007లో ఈ చట్టం అమలులోకి వచ్చిందని తద్వారా లక్షలాది మంది గిరిజనులకు తాము సాగు చేసుకుంటున్న అటవీ, పోడు భూములపై అటవీ పట్టాలు వచ్చాయని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ చలువేనని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ అనంతగిరి లోని హరిత రిసార్ట్‌లో జరుగుతున్న మూడు రోజుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..., కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడానికి మనమందరం కష్టపడాలని, అప్పుడే ఇందిరాగాంధీ గారు సూచించిన ఇరవై సూత్రాల కార్యక్రమం అమలవుతుందని, గరీబ్ హఠావో సాకరం అవుతుందన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడానికి మీరు కార్యకర్తలుగా ఎంత కష్టపడుతున్నారో నేను అంతకు రెట్టింపు కష్టపడతానని తెలిపారు. రాజ్యాంగంలో 5, 6 షెడ్యూల్‌లను ప్రత్యేకంగా గిరిజనులకు, ఆదివాసిలకు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ గిరిజనులు, ఆదివాసీలకు రాజ్యాంగ హక్కులను కట్టబెట్టిందన్నారు. రిజర్వేషన్లను ఉపయోగించుకొని నేడు గిరిజనులు విద్యా, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు అంటే దానికి కారణం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం కల్పించిన రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లు కారణమన్నారు. తాను ఈ రోజు రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన పదవిలో ఉన్నాను అంటే దానికి కారణం భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దళిత, గిరిజన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని తెలిపారు. ఈ దేశంలో ప్రకృతి సంపదపై మొదటి హక్కు గిరిజనులకు ఉంటుందన్నారు.

ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జమిందారి వ్యవస్థ రద్దు, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకురావడంతో గిరిజనుల కు భూములపై హక్కులు వచ్చాయన్నారు. అప్పటి వరకు వ్యవసాయ కూలీలుగా బతుకుతున్న గిరిజను లు భూములకు యజమానులు అయ్యారని పేర్కొన్నా రు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 25 లక్షల ఎకరాల భూములను దళితులు, గిరిజనులకు పంచి వాటిపై హక్కులు ఇవ్వబడ్డాయని గుర్తు చేశారు. 1976 లో లంబాడీలు, ఎరుకల, యానాది లను ఎస్టి జాబితాలో చేర్చి వారి అభ్యున్నతికి ఇందిరాగాంధీ గారు తోడ్పడ్డారని కొనియాడారు. ఈ ఏడాది బడ్జెట్ లో గిరిజనుల అభివృద్ధి కోసం 17 వేల 167 కోట్లు కేటాయింపు జరిగిందని, రాజీవ్ యువ వికాసం పథకంలో ట్రైకార్ ద్వారా నిరుద్యోగ గిరిజన యువకులకు ఉపాధి కల్పించడానికి ఈ ఒక్క ఏడాదికి 1,360 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో కేవలం 545 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని కాగితాల మీదనే ఉండేవని, తాండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు,కాని అభివృద్ధి ఏమి లేదని, గ్రామ పంచాయతీ భవనం లేదని, రోడ్లు లేవని, కార్యదర్శులు లేరన్నారు. కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తాండాల అభివృద్ధికి నిధులు భారీ ఎత్తున మంజూరు చేస్తుందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో బలరాం నాయక్ కేంద్ర మంత్రి అయ్యారని, దేశంలో లంబాడిల నుండి మొదటి సారి కేంద్ర మంత్రి అయింది బలరాం నాయక్ అని అన్నారు. బిజేపి మత రాజకీయాలను తిప్పి కొట్టాలని, గిరిజనుల హక్కులను కాపాడేదని, వారి అభివృద్ధికి కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే, ఈ విషయాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్ళాలని, ప్రతి గిరిజన సోదర, సోదరులకు అర్థం అయ్యే విధంగా చెప్పాలని కోరుకుంటూ నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు విక్రాంత్ బురియా, ఆదివాసి కాంగ్రెస్ కన్వీనర్ రాహుల్ బల్ జి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు చిగుర్లపల్లి రమేష్ కుమార్, ముక్తార్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం...

● ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్



ఆర్థిక సహాయం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 20)ఃనిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో పట్నం పెంటయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వెలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, వడ్డే చిన్న వెంకటయ్య, జంగం కిష్టయ్య, నీల రాఘవేందర్, బోరింగ్ నర్సింహులు, ఆంజనేయులు, కొత్త. వెంకట్రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో 16 మందిని కారుణ్య నియమాకం కింద ఎంపిక చేశాం...

● సీఎం చేతులమీదుగా నియమాకపత్రాలు అందజేత
● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20)ఃవికారాబాద్ జిల్లాలో కారుణ్య నియామకం క్రింద 16 మందిని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు జిల్లా నుండి కారుణ్య నియామకం క్రింద ఎంపికైన 16 మందిని తీసుకొని బస్సులో ఉదయం హైదరాబాద్‌కు బయలు దేరడం జరిగిందన్నారు. వారికి గురువారం నగరంలోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారని అయన తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి గొప్పదైనది...

● మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి ● జడ్పీహెచ్ఎస్ నాగవరంలో ఎన్. విమల దేవికి ఘన వీడ్కోలు



కీసర,మేజర్ న్యూస్ (మార్చి, 20):జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల నాగవరంలో ఉపాధ్యాయురాలు ఎన్. విమల దేవి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, “ఉపాధ్యాయ వృత్తి గొప్పదైనది. ఎన్. విమలా దేవి తమ విద్యా జీవితంలో ఎంతోమంది విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించారు. వారి సేవలు చిరస్మరణీయ మైనవి” అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీ.సీ. రాములు, ఉపాధ్యాయులు వనజ, రాజ్యలక్ష్మి, అరవింద్, వరమ్మ, శ్రీదేవి, సరిత, మాలోత్ పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, నాగరాజు తదితర ప్రముఖులు కూడా పాల్గొని, విద్యారంగానికి ఎన్. విమలా దేవి అందించిన విశేషమైన సేవలను కొనియాడారు.



# నకిలీ పత్తి విత్తనాల రవాణా భగ్నం

● డీసీఎం స్వాధీనం, డ్రైవర్ అరెస్ట్!
● శామీర్‌పేట వద్ద పోలీసుల ప్రత్యేక ఆపరేషన్
● ప్రధాన నిందితుడు పరారీలో...



వివరాలు వెల్లడిస్తున్న డీసీపి కోటిరెడ్డి

షామిర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి,20):నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్న భారీ అక్రమ రవాణాను శామీర్‌పేట పోలీసులు భగ్నం చేశారు. శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద బ్రిడ్జి కింద అనుమానాస్పదంగా ఉన్న డీసీఎం వాహనాన్ని తనిఖీ చేయగా, 3750 కిలోల (150 బస్తాల) నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సురేష్ కోసం గాలింపు చేపట్టారు.

**రూ.50 వేలకు ఒప్పందం, నకిలీ విత్తనాల తరలింపు:**

డీసీపీ కోటిరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, మంచిర్యాలకు చెందిన సొల్లు సురేష్ అనే వ్యక్తి, నరేశ్ అనే డ్రైవర్ ద్వారా కర్ణాటక కుస్తగి నుంచి డీసీఎం వాహనంలో నకిలీ పత్తి విత్తనాలను తరలించేందుకు రూ.50 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. నరేశ్ కొస్తంగికి చెందిన రమణ అలియాస్ రామయ్య ద్వారా టీఎస్ -19 టీ - 3447 నంబర్ గల డీసీఎం వాహనాన్ని వినియోగించాడు. మార్గమధ్యలో శామీర్‌పేట వద్ద పోలీసులు ఈ అక్రమ రవాణాను అడ్డుకున్నారు.



పట్టుబడ్డ నకిలీ విత్తనాలు

**రైతులకు హెచ్చరిక - నకిలీ విత్తనాలను ఉపయోగించొద్దు:**

తక్కువ ధరకు ఆకర్షితులై నకిలీ విత్తనాలను కొనుగోలు చేయొద్దని పోలీసులు రైతులకు హెచ్చరించారు. నకిలీ విత్తనాల వినియోగం వల్ల భూసారం నష్టపోవడంతో పాటు దిగుబడి కోతకు గురికావచ్చని తెలిపారు.

**ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న అధికారులు:** ఈ కేసును వివరించేందుకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డీసీపీ కోటిరెడ్డి, ఎస్ఓటి డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ రాములు, సీఐలు శ్రీనాథ్, శామ్ సుందర్ రెడ్డి, డిఐ గంగాధర్, ఏఓ రమేష్, ఎస్ఐ దశరత్, హారిక మరియు పోలీసులు పాల్గొన్నారు.పోలీసులు ఈ కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తుండగా, పరారీలో ఉన్న నిందితుడిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ

▶▶ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

▶▶ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాని కాంగ్రెస్ పార్టీ గుర్తించి అసెంబ్లీలో బిల్లు ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం పొందిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ... బీసీలకు పెద్దన్నగా రాహుల్ గాంధీ, ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో బీసీలకు ఎంతో మేలు జరగనుందని అన్నారు. దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం కాంగ్రెస్ పార్టీ గుర్తించి బిల్లు ఆమోదం పొందడం జరిగిందిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ అని అన్నారు. బలహీన వర్గాలు సైతం రాజకీయాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పీసీసీ నాయకులు ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు బలింగని జంగయ్య, ఎర్ర జైహింద్, రాళ్లగుడెం శ్రీనివాస్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, పుట్టగళ్ళ జగన్, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, బంగారి అశోక్, సూర్ణగంటి విజయ్, రాఘవేందర్ రెడ్డి, ఏదుల్ల ప్రతాప్ రెడ్డి, అమృత నాయుడు, టేకుల సుధాకర్ రెడ్డి, కుమార్, గిరి ముదిరాజ్, రంజిత్ రెడ్డి, భాను, సామ వరుణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర మీడియా అద్యక్షుడిగా రామకృష్ణ

▶▶ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్ట్లు

▶▶ సీనియర్ జర్నలిస్ట్ కృష్ణకు అరుదైన గౌరవం దక్కింది : జర్నలిస్ట్లు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 20) : జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర మీడియా అద్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ చీమల రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయనను పలువురు మీడియా జర్నలిస్ట్లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ యాదవ్‌ను యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర మీడియా అద్యక్షుడిగా నిమించడంతో తోటి జర్నలిస్ట్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యాదవులంతా ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్నారని, ప్రభుత్వం యాదవ్‌లకు ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తనపై నమ్మకంతో రాష్ట్ర మీడియా అద్యక్షుడిగా నియమించిన యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షులు మేకల రాములుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్లు పాండు రంగారెడ్డి, సత్యనారాయణ, చెరుకూరి మహేందర్, పల్లాటి జగన్, మహేందర్, అశోక్, చెరుకూరి మల్లేష్, కుమార్, సురమోని బాబు, పంది శ్రీను, నగేష్, సుదర్శన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# గోల్కొండకోటపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యం

**రంగారెడ్డి జిల్లా బీజేపీ గ్రామీణ అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్ గౌడ్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 20) 5 : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా గ్రామీణ అధ్యక్షులుగా పంతంగి రాజ్భూపాల్ గౌడ్ ని ఎన్నిక చేసిన నేపథ్యంలో ఆయన శంషాబాద్లో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర అధిష్టానం నాపై నమ్మకంతో గురుతరమైన భాధ్యతను ఇచ్చినందుకు ధన్యవాదాలు. భారతీయ జనతా పార్టీ గోల్కొండకోటపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో కొత్త పాత అన్ని పార్టీ వర్గాలను కలుపుకొని జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి నా శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ కార్యకర్తలను సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సహకార సంఘంలో గెలుపు కోసం కృషి చేస్తానని అందు బీజేపీ కార్యకర్తలు భాధ్యతగా పనిచేస్తామన్నారు. మా పార్టీలో ఎలాంటి గొడవలు గ్రూపులు లేవు మాది బీజేపీ కుటుంబ నేపథ్యం కానీ పార్టీ గెలుపు కోసం అందరూ పోటీ తత్వంతో పని చేస్తున్నారన్నారు. మెన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి అందరూ కలిసి కట్టుగా కృషి చేశాం అలాగే రాబోయే కాలంలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగే అవకాశం వున్నా రంగారెడ్డి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తప్పకుండా మా పార్టీ విజయం కోసం పోరాడుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శంషాబాద్లో ఎంపీపీ జడ్పీటీసీలు బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు. ఎవరైనా బీజేపీ పార్టీలోకి రావడానికి ఇష్టంతో వున్న వారికి నరేంద్ర మోడీ ఆశయాల సాధనకు సదా ఆహ్వానం పలుకుతామన్నారు.

# ఈటల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందెల శ్రీరాములు



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20):హుజురాబాద్ ప్రజల గుండె చప్పుడు...మల్కాజ్‌గిరి ప్రజల మనస్సులో స్థానం పొందిన ప్రజా నాయకుడు, తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్రతో ముందుకు సాగిన పోరాట యోధుడు...పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కార్యవర్గ సభ్యులు అందెల తో పాటు పలువురు నేతలు శామీర్ పెట్లోని వారి నివాసంలో నిర్వహించినటువంటి జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర్రే మల్లేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు మాజి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, కందుకూరు మండల బిజెపి నాయకులు వెంకటేష్ ముదిరాజ్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి చేయుత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 20): కడ్తాల మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి రాఘవ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి గురువారం చికిత్స పొందున్న రాఘవను పరామర్శించి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. అనంతరం రాఘవకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లును కోరడం జరిగిందని, బాధితుడి వైద్య ఖర్చుల కోసం రాఘవ కుటుంబానికి 5వేల రూపాయలను అందజేసినట్లు ఎల్.ఎన్.రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల పేదలకు రాజకీయాలకు తావివ్వకుండ నిరంతరం సేవలందిస్తున్నట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సే తమ ధ్యేయంగా తోచినవిధంగా తోడ్పాటునిచ్చి ఆదుకుంటున్నట్లు వివరించారు.

# ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జగన్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 20): ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కందుకూరు జగన్ డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు మండలంలోని నేదునూరులో జరుగుతున్న ఉపాధిహామీ పథకంలో హామీ పని చేస్తున్న కూలీలతో రైతు సంఘం నాయకులు బడ్డీరపు శ్రీనివాస్‌తో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్, అంజయ్యలు మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, రోజు కూలీ 600 వందలకు పెంచాలని, కుటుంబలంలో నలుగురు ఉంటే ఒక్కొక్కరికి 25 రోజులు పని ఉంటుందని, వంద రోజులు కల్పించాలని, దీన్ని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పోటో తీసేవిధానం రద్దుచేయాలని, పే స్లిప్పులు ఇవ్వడం లేదని, దీని పట్ల అధికారులు నిర్లక్ష్యం ఉంటుందన్నారు. పని ముట్లు 10 సంవత్సరాల క్రితం ఇచ్చారని, కొత్తవాటిని ఇవ్వాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్నందులు ఉదయం పూటమాత్రమే పని కల్పించి, తాగునీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మిడికల్ కిట్లు అందుబాటు ఉంచాలని కోరారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో గ్యాస్ సబ్సిడీ, ఆత్మీయ భరోసా ఉపాధి హామీకి లింక్ తీసివేసి భూమిలేని నిరుపేదలకు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అకగళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 20): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని చేవెళ్ల మున్సిపల్ కమి షనర్ పూర్ణ చందర్ అన్నారు. మున్సి పల్ పరిధిలోని దామరిగిద్ద వార్డు కార్యాలయంలో గురు వారం యశోధ ఆసుపత్రి సౌజన్యంతో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు చంద్రయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. 185మందికి వివిధ రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. వైద్యశిబిరాల్లో పరీక్షలు చేయించుకోవడం వల్ల తమకు ఉన్న జబ్బులు తెలుసుకోవచ్చని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల గ్రామ కార్యదర్శి రాఘవేందర్, గ్రామస్తులు సిమోన్, నర్సింలు, వెంకటయ్య,భీమయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది...

● మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్




మాట్లాడుతున్న అనిత రామచంద్రన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20):అంగన్‌వాడీ పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల అంగవైకల్యం, తదితర అంశాలపై సిడిపిఓ లు, సూపర్ వైజర్లు, సఖీ, ఐసిపిఎస్ అధికారులు, సిబ్బందితో ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లలను వారి యొక్క తల్లిదండ్రులతో మాత్రమే పంపించాలని, కుటుంబ సభ్యులు కాని వారితో పిల్లలను పంపించకూడదని ఆమె సూచించారు. పిల్లల జీవితాలను మెరుగు పర్చేందుకు బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని శారీరక వైకల్యం, ఫిట్స్, ఉబ్బసం, ఆకస్మిక కదలికలు, స్పృహ తప్పడం, వినికిడి సమస్య, కారణం లేకుండా శిశువు ఏడ్వడం, మానసిక సమస్య తదితర సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామ్, మామ్ పిల్లలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలపై సమాజంలో అవగాహన కల్పించాలని ఆమె అధికారులు సూచించారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వ హిస్తున్న అనాధాశ్రమాలను



సిడిపిఓలు, సూపర్వైజర్లు, సఖి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అనిత రామచంద్రన్.

అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆమె తెలిపారు. పిల్లలు మంచి అలవాటులపై అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీలో మెరుగైన సౌకర్యాల కోసం టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్‌కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పరిష్కారిస్తామని ఆమె తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లోని వివిధ సమస్యలతో బాధపడే 140 మంది పిల్లల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. గ్రామాల్లో గృహాలను సందర్శించి వారం రోజుల్లో అనారోగ్యంతో కూడిన పిల్లల వివరాలను సేకరించి శస్త్ర చికిత్సల కోసం కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. 6 సంవత్సరాలలోపు పిల్లల పెరుగుదల ఎదుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ, ఆర్జేడి మోతి, రాష్ట్ర సిడీపీఓ అరుణ, డిపీవో జయసుద, మానసిక వైద్యులు డాక్టర్ శ్రవణ్ రెడ్డి, రుషికేశ్ లు పాల్గొన్నారు.



మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శికి అంగన్వాడి పిల్లల అంగవైకల్య తదితర అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న జిల్లా కలెక్టర్

# మధ్యాహ్న భోజన కార్మికుల కోసం ఎన్నికల హామీ అమలు చేయాలని డిమాండ్

● ఇందిరా పార్క్ వద్ద మార్చి 24న మహా ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 20): తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ వేతనాల పెంపు, పెండింగ్ బకాయిల చెల్లింపుల కోసం ఉధృతంగా పోరాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో కార్మికురాలికి రూ.10,000 వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, గురువారం రోజు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం సమర్పించారు.ఈ ధర్నాకు యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రేమలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000/- వేతనం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా నేటికీ ఆ హామీ అమలు కాలేదని ఆమె మండిపడ్డారు. ప్రధాన డిమాండ్లు: 8 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 3 నెలలుగా వేతన బకాయిలు చెల్లించలేదు. పాఠశాలల్లో వంటకు అవసరమైన గ్యాస్ ఉచితంగా సరఫరా చేయాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఎన్నికల హామీ మేరకు రూ.10,000/- వేతనం వెంటనే అమలు చేయాలి.ప్రస్తుతం, సర్కారు వారానికి 3 కోడిగుడ్లు అందజేయాలని ఒత్తిడి చేస్తోంది. కానీ, ప్రభుత్వం అందించే బడ్జెట్‌తో 2 గుడ్లు కూడా రావడం లేదు. గత 8 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు అప్పులు చేసి వాటిని సరఫరా చేస్తున్నారని యూనియన్ నాయకులు ఆరోపించారు. అందువల్ల, అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేస్తున్నట్లుగా పాఠశాలలకు కూడా ప్రభుత్వం నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులైన విజయలక్ష్మి, భాగ్య, మంజుల, తదితరులు పాల్గొన్నారు.ఇక మార్చి 24న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా జరగనుంది. అన్ని జిల్లాల మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ ఆందోళనలో పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ కోశాధికారి కె. ఉన్ని కృష్ణ పిలుపునిచ్చారు.



# అంగన్వాడికి ఫ్యాన్ విరాళమిచ్చిన సాయిబాబు

● సాయిబాబా అభినందించిన అంగన్వాడి ఉపాధ్యాయులు



సీలింగ్ ఫ్యాన్‌ను విరాళంగా అందజేస్తున్న సాయిబాబు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 20) :** వేసవి కాలంలో ఎండ నుంచి చిన్నారులు ఇబ్బందులు పడకుండా మండలంలోని శ్రీరంగవరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు కోటంగారి సాయిబాబు సీలింగ్ ఫ్యాన్ ను విరాళమిచ్చారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతో అంగన్వాడి సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను అందజేశామని తెలిపారు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్న తరుణంలో చిన్నారుల కోసం ఈ సీలింగ్ ఫ్యాన్ అందజేసినట్లు సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబును అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి సహాయకురాలు అభినందించారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి.జి. వినోద్ కుమార్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 20): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని యస్.సి. కులాలకు చెందిన అర్హులైన విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు గడువు:**

తేదీ: 20.03.2025 నుండి 19.05.2025 వరకు

**దరఖాస్తు విధానం:**

విద్యార్థులు ఇ-పాస్ వెబ్సైట్ (https://www.tgepass.cgg.gov.in ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలి.ఈ విషయాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీలోనే విలీనం : వజ్రెష్ యాదవ్ హామీ



షామిర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 20): పొన్నాల గ్రామం మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో విలీనం కానుందని వచ్చిన వార్తల నేపథ్యంలో, గ్రామస్థులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్‌ని కలిసి వివరణ కోరారు. అయితే, పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీలోనే కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి అపోహలు లేవని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన లేఖను చూపిస్తూ వజ్రెష్ యాదవ్ స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, మాజీ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మ్యాడబోయిన రమేష్, అలాగే రఘు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అనంత రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

● షామీర్పేట బీజేపీ శ్రేణుల ఉత్సాహభరిత ఆనందోత్సవం



షామీర్పేట,మేజర్ న్యూస్(మార్చి 20): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ షామీర్పేట మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలియా బాద్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర స్వామి రత్నాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. వేడుకలో ఎంపీకి శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ నేతలు పాల్గొనడం, కార్యకర్తల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈటల రాజేందర్ ఆయురారోగ్య సాధన కోసం ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి ఎంపీ నివాసం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. నేతలు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిళ్ల అశోక్, బీర్పూర్ వెంకటేష్, వైస్ ఎంపీపీ వంగరి ఉదయ్ కుమార్, సినీ రంగ నాయకురాలు హైమావతి రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బీజేపీ కార్యకర్తలు జై శ్రీరామ్ జై భాజపా నినాదాలతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ మరిన్ని ప్రజాసేవా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం...

**● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ● సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన కలెక్టర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20): పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని పూర్తి ఏర్పాట్లు చేశామని,ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన చాంబర్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిడెంట్ లు,ఇన్విజిలేటర్‌లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయినీగ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు జూమ్ మీటింగ్ ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే


జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని, పరీక్షలు జరిగినన్ని రోజులు ఎలాంటి సెలవులో వెళ్లరాదని, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, విద్యా శాఖాదికారి రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల పిహెచ్‌సి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా స్థాయి పెంపు

**● సిహెచ్‌సి నిర్మాణానికి రూ.12.70కోట్ల నిధులు మంజూరుచేసిన ప్రభుత్వం ● స్థాయి పెంపుకు కృషిచేసిన అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లు రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు : మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 20):మాడ్గుల మండల కేంద్రంలో దాదాపు 3 దశాబ్దాల కిందట నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మహర్దశ చేకూరింది. ఉమ్మడి జిల్లాల్లో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండల ప్రజలందరి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతమున్న పిహెచ్‌సి స్థాయి నుండి 30 పడకల స్థాయి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చాలని గతంలో అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మా, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లు రవిల దృష్టికి తీసుకెళ్ళడంతో గురువారం మాడ్గుల పిహెచ్‌సిని 30 పడకల కమ్యూనిటి హెల్త్‌సంటర్‌గా మార్చేందుకు అవసరమైన ఉత్తర్వులు వెలువరిస్తూ సిహెచ్‌సి భవన నిర్మాణానికి 12కోట్ల 70లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరుచేసినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య తెలిపారు. ఈమేరకు ఆసుపత్రి స్థాయి పెంపుకు కృషిచేసిన అభ్యుధ యభారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లు రవిలకు నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాలకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాట్ల యాదయ్యగౌడ్ వివరించారు.


మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

# 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్...

**● విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి ● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 20):నేటి నుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న జిల్లాలోని విద్యార్థులందరికీ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరూ గుంపులు గుంపులుగా గుమిగూడి ఉండకూడదని, పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్షా సమయంలో మూసివేయాలని ఆయన సూచించారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల దగ్గర చట్టవిరుద్ధమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని, ఎక్కడ ఎవరికైనా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగితే డయల్ 100కి కాల్ చేసి పోలీసు అధికారులకు తెలియజేయాలని ఆయన తెలిపారు.



# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**● బీసీ రిజర్వేషన్ – ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయం ● రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్**

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 20): రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్రత కల్పించడం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, మండల యూత్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని మహేష్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద బీసీ బిల్లును 42శాతం అసెంబ్లిల్లో ప్రవేశ పెట్టి నందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతురెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, మండల యూత్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి రామకృష్ణ , యన్‌ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్ తో పాటు పలువురు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవుంతురెడ్డి మాట ఇస్తే తప్పని వ్యకి అన్నారు. బీసీ రిజర్వేషన్ పెంపుదల తెలంగాణ చరిత్రలో నిలచిపోయే గట్టాలని పెర్కోన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాట ఫలం దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పలువురు తెలియచేశారు. ఎన్నికల మేనిపోస్టోలో హమీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ పార్టీ తమ మాట నిలబెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ కోళ్ల గోపాల్, మండల యూత్ కాంగ్రెస్ సభ్యుడు కిరణ్‌కుమార్, సోషల్ మిడియ ఇన్‌చార్జీ సంజీవ్ విద్యాకర్, గోపాల్, సునీల్, రాము, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు అంతా సిద్ధం

**● నేటి నుండి మొదలై ఏప్రిల్ 4 వరకు ● మండల విధ్యాదికారి కస్నా నాయక్**



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మార్చి20) : పది పరీక్షలకు సర్వసిద్ధం చేశామని మండల విధ్యాదికారి కస్నా నాయక్ తెలిపారు. గురువారం మండల విధ్యావనరుల కేంద్రంలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నేటి నుండి పది పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 4వ తారీఖు వరకు మండల వ్యాప్తంగా 9 సెంటర్లలో పది పరీక్షలు నిర్వహిస్తుండగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 626 మంది, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 678 మందితో కలిపి మొత్తం 1304 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొని, ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తప్పనిసరిగా చూపించి పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలని పేర్కొన్నారు. పరీక్ష కే ంద్రాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకొని మౌళికవసతులైన త్రాగునీటిని ఏర్పాటు చేయగా పరీక్ష కేంద్రానికి 400 మీటర్ల దూరంలో ఎక్కడ జీరాక్స్ సెంటర్లను తె రవకూడదని , పరీక్ష కే ంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

# రోడ్డు విస్తరణకు సంబంధించిన భూ యజమానులతో చర్చించిన కమిషనర్


యజమానులతో సమావేశమైన మున్సిపల్ కమిషనర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నియోపోలీస్ అనుసంధానిత లింక్ రోడ్డు విస్తరణకు సంబంధించి బాధిత భూ యజమానులతో మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోపోలీసు అనుసంధానిత లింక్ రోడ్డు విస్తరణతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. ఈ మేరకు యజమానులతో నిర్వహించిన సమావేశంలో అందరూ సానుకూలంగా స్పందించారని వివరించారు. యజమానులు సానుకూలత వ్యక్తం చేయడంతో మున్సిపల్ కమిషనర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ లింక్ రోడ్డుతో స్థానికంగా ఎంతో అభివృద్ధి చెందడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 20):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో కొలువై ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉగాది బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి గ్రామంలోని అర్చకుల నివాసం నుంచి దేవాలయానికి మేళతాళాలతో సంకీర్తనలతో ఊరేగింపుగా తీసుకురావడంతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ఆలయ ఈవో బాల నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోట్లా మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు రుద్ర హోమం నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ, హారతి ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈవో బాల నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోట్లా మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాండు శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాకోడళ్లే హతమార్చారు...

● హన్మాపూర్ హత్య ఘటనలో అత్తాకోడళ్లు రిమాండ్


మృతుని తల్లి లక్ష్మమ్మ (ఫైల్ ఫోటో)


మృతుని భార్య సబిత (ఫైల్ ఫోటో)

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (మార్చి 20): వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామంలో కలకలం రేగిన వ్యక్తి హత్య కేసును పోలీసులు చేధించారు. గురువారం అత్తా, కోడళ్లను పెద్దేముల్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు . పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి కథనం ప్రకారం... పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన బక్కని వెంకటేశ్ (33) వ్యవసాయం చేస్తూ జీవిస్తుంటాడు. బుధవారం తెల్లవా రుజమూనా వెంకటేశ్ రక్తపు మడుగుల్లో శవమైతేలాడు.

మృతుని సోదరుడు శ్రీనివాస్ తన అన్నను తల్లి, వదినలే హత్య చేసినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసు కున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. బుధవారం రాత్రి వెంకటేశ్ మద్యం సేవించి భార్య సబిత, తల్లి లక్ష్మమ్మలతో గొడవపడ్డారు. ప్రతి సారి వేధించడంతో భరించలేక వెంకటేశ్‌ను హత్య చేయాలని అనుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న వెంకటేశ్‌ను చెవి వెనకభాగంలో రాడ్లతో బలంగా ఇద్దరు కొట్టారు. ఆ తర్వాత మృతి చెందాడని నిర్ధారించుకున్న తర్వాత శ్రీనివాస్ ఇంటికి వెళ్లి అన్న చనిపో యాడని చెప్పి పరారయ్యారు. గురువారం భార్య సబిత, మృతుని తల్లి లక్ష్మమ్మను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చాగ న్యాయమూర్తి అత్తా,కోడళ్లను రిమాండ్కు తరలించారు. తండ్రి హత్యకు గురై మరణించడంతో తల్లి, నానమ్మ జైలుకు వెళ్లడంతో చిన్నారులు లావణ్య,కిషోర్లు అనాథలయ్యారు. మద్యం రక్కసి పచ్చని కుటుంబంలో చిచ్చురేపింది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 20): మండలం లోని చెల్లాపూర్ గ్రామం సిసి రోడ్డు పనులు సిఆర్ఆర్ నిధుల నుండి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శరణయ్య. మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ పంచాయత్ కార్యదర్శి వెంకటేష్ ఏబీఎన్ రిపోటర్ హన్మంతు. కె శ్యామప్ప. సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్. యు దేవేందర్. కె. నర్సింలు. ఆర్. మహేష్ గడ్డం రాములు. సుంకరి మహిపాల్. మొగులప్ప. మాల రాములు తదితరుల్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు...

★సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్

కీసర, మేజర్ న్యూస్ ,(మార్చి 20): సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కీసర మండల కేంద్రంలోని చీర్యాల గ్రామపంచాయతీలో నిర్వహించిన రైతు సంఘం మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభకు మేడ్చల్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు జంగయ్య అధ్యక్షత వహించారు.

★రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం: తోటపల్లి శంకర్

ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ.....వ్యవసాయ రంగంపై 70% మంది ప్రజలు ఆధారపడి ఉన్నప్పటికీ, నేటి పాలకులు కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మధ్యదళారులు, వ్యాపారులు, సిండికేట్ ఐ దోచుకుంటున్నారు. పాలకులు రైతుల కష్టాలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు అని విమర్శించారు.

★రైతుల గోషను పట్టించుకోవడం లేదు: నిమ్మల నరసింహులు

మేడ్చల్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు మాట్లాడుతూ....,రైతులు పండించిన పంటలకు సరైన ధర లేక, అప్పుల ఊబిలో కూరుకుపోతు న్నారు. ప్రభుత్వాలు వారి గోషలను పట్టించుకోవడం లేదు. రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా చట్టాలు రూపొందించుకుంటూ, తమ అసలైన ముద్రను బయటపెడుతున్నారు. చిన్న రైతుల కోసం ప్రోత్సాహ




కాలు ప్రకటించకుండా, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు, సబ్సిడీలు, మాఫీలు అందజేస్తున్నారు. అని ఆందోళన వ్యక్తం చేశారు.

★రైతు సంఘం కొత్త కమిటీ ఎన్నిక:

ఈ మహాసభలో కీసర మండల రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

మండల అధ్యక్షురాలిగా – కోల శోభ

ప్రధాన కార్యదర్శిగా – కొండ చిత్తారి

ఉపాధ్యక్షులుగా – ఎన్. వెంకటేష్ యాదవ్

కోశాధికారిగా –భరత్

సహాయ కార్యదర్శులుగా– ఏ. అనిల్, కోల కృష్ణ

మహాసభ ముగిసిన అనంతరం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. జంగయ్య, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప, సిపిఐ మండల కార్యదర్శి ఎన్. కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జుంటుపల్లి అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

● ఎన్ఆర్ఈజీఎస్ 53 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 20): మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి అతి తక్కువ సమయంలో ఎన్ఆర్ఈజీఎస్ 53 లక్షల నిధులతో గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో సీసీ రోడ్డు ప్రారంభించారు,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక దృష్టితో జుంటుపల్లి గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుందని గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ సీనియర్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,నల్లనింగి రవి గౌడ్, మల్లప్ప(పైలెట్ )సురేష్, రామచందర్, ఎల్లప్ప,అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

● సిపిఎం మండల కార్యదర్శి యు.బుగ్గప్ప



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 20): మండలం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికస్ పథకంలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి యు.బుగ్గప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది. ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరాశ తో వెనుతిరుగుతున్నారు. కావున వెంటనే ప్రభుత్వం రేషన్ కార్డు లేకపోయినా అప్లికేషన్ ఇవ్వాలి అన్నారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు



దోమ, మేజర్ న్యూస్ (మార్చి 20):
నేటి నుంచి ప్రారంభం కాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు దోమ మండలం లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దోమ మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు. దోమ మండలం లో మొత్తం 452 గురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ లో ఒక పరీక్ష కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపుర్ లో ఒక పరీక్ష కేంద్రం, రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 223గురు బాలురు 229 గురు బాలికలు హాజరు కానున్నారు. దోమ పరీక్ష కేంద్రం లో 207 దాదాపుర్ పరీక్ష కేంద్రం లో 245 విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారు.

మండలంలో మొత్తం 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఒక కస్తూరిబా గాంధీ విద్యాలయం నుంచి విద్యార్థులు హాజరు అవుతున్నారు. తెలుగు మీడియంలో 226,ఇంగ్లీష్ మీడియంలో 226 విద్యార్థులు హాజరైవుతారు,చిట్టింగ్ స్క్వార్డ్‌గా దోమ ఎంపీడీవోగ్యామా, ఫిల్లిఫ్ డిఓగా, శ్రీనివాస్ సీఎస్‌గా విధులు నిర్వహించ నున్నారు. విద్యార్థులు ఉదయం.9.00 వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు జరుగును. పరీక్ష ప్రశాంతమైన వాతావరణం నిర్వహించడం జరుగుతుంది కావున విద్యార్థులు ఎలాంటి భయందోళన చెంద కూడదని వారు తెలిపారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో
# సీసీ రోడ్డు నిర్మాణం

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 20):
మండలం పరిధిలోని దేవనూర్ గ్రామంలో రూ 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో దేవనూర్ గ్రామస్థుల కాంగ్రెస్ సినియర్ నాయకులు పెద్దపులి ఖాసీం ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. తాండూరు బుయ్యాని మనోహర్ రెడ్డితోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమని అన్నారు,ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ.... గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రతి గ్రామం ప్రగతి బాటలో ప్రయాణిస్తాయి అన్నారు. ఈ సందర్భంగా దేవనూర్ గ్రామంలో ఇబ్బందులు గ్రహించి వారి కోరిక మేరకు ఇచ్చిన సిసి రోడ్ల నిర్మాణం హామీ ఇచ్చారని తెలిపారు. అదే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం ఈకార్యక్రమంలో పెద్దపులి ఖాసీం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు,యూవ నాయకులు శ్రీనివాస్ గౌడ్,శ్రీశైలం, నర్సిములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

## ఏ బి సి డి వర్గీకరణ సాధించిన ఘనత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత జననేత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో బాలాపూర్ మహనీయుల చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోద తెలపడం వల్ల పద్మశ్రీ జననేత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. త్యాగ ఫలితమే గుర్తుగా అమరవీరులకు ఘన నివాళులర్పించారు. మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి తొట్ల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టం మందకృష్ణ మాదిగ శ్రమ ఫలం, అమరుల త్యాగ ఫలం, ఉద్యమ అమరుల త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధించమన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అంటే ముప్పై సంవత్సరాల కాలంగా సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలితం మాదిగ అమరుల త్యాగ ఫలితమే అని గుర్తు చేసుకున్నారు. సామాజిక న్యాయం అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ ముప్పై ఏండ్లుగా అనేక పోరాటాలు అడ్డంకులు, నిర్బంధాలు నిందలు అరెస్టులు, జైళ్ళు చివరకు ఉద్యమంలో ప్రాణత్యాగాలు జరిగి చివరకు లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలియజేశారు. మాదిగ అమరుల త్యాగ ఫలంగా వారి త్యాగాలను తలుచుకొని ఉద్యమనేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలంగా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ లోనున్న మాదిగ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకుల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ముచ్చర్ల ఆనంద్ మాదిగ,బాలాపూర్ మండల్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ తొట్ల శ్రీనివాస్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు ఆలంపల్లి అంజయ్య మాదిగ,చాగంటి పుల్లయ్య మాదిగ, పగడాల వెంకటేష్ మాదిగ, దాసరి మహేందర్ మాదిగ, ఆర్టీసీ నరసింహ మాదిగ, మే స్వామి మాదిగ, సిహెచ్ వెంకటేష్ మాదిగ, చిన్న బాలరాజ్ మాదిగ, డేరంగుల రమేష్ వడ్డెర, కందుకూరి రాము మాదిగ, అంజయ్య మాదిగ, మే ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు క్యారగారి శ్రీధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఓం ప్రకాష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య మాదిగ, టి. కృష్ణ మాదిగ, దాసరి ప్రభాకర్ మాదిగ, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం అందించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- 27 న పాదయాత్రను విజయవంతం చేయాలి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 20): ఫార్మాసిటీ, ఫోర్త్ సీటీ పేరుతో రైతులు భూములను బలవంతంగా భూములు సేకరించిందని 2013 చట్టం ప్రకారం రైతులకు బహిరంగ మార్కెట్‌లో ధరను చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి ఆధ్వర్యంలో రావిచెట్టు చందు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యాదయ్య మాట్లాడుతూ... ఫార్మాసిటీ పేరుతో సేకరించిన వేలాది ఎకరాలు రైతులకు కాకుండా బోగస్ పేర్లతో రాజకీయ నాయకులు కోట్ల రూపాయలు కొల్లగొట్టారని దీని న్యాయవిచారణ జరిపించి, నిజానిజాల బయటపెట్టి లబ్దిదారులకు డబ్బులు అందించాలన్నారు. ఫోర్త్ సీటీ పేరుతో ఎగ్జిట్ 13 నుండి ఆకుతోటపల్లి వరకు 330 పీట్ల రోడ్డుకు రైతులనుండి బలవంతంగా సేకరిస్తున్న భూములు చట్టం ప్రకారం చెల్లించవల్సి ఉన్న 60 నుండి 70 లక్షలు చెల్లిస్తున్నారని, లావాణి పట్టా భూములకు 14 లక్షలు చెల్లించి రైతుల నుండి భూములు లాక్కుంటున్నారని అన్నారు.

★ ప్రభుత్వం రైతులను నుండి బలవంతంగా భూములు తీసుకుంటున్నారని



రైతుల ఇష్ట ప్రకారం భూములు తీసుకోవాలని రైతులను చైతన్య పరిచేందుకు ఈ 25 నుండి కందుకూరు మండలంలోని ఆకులమైలారం, అన్నోజిగూడ,బేగరి కంచ మీర్‌ఖాన్ పేట్, ముచ్చర్ల, సాయిరెడ్డి గూడ గ్రామలు, యాచారం కరిమిద్ద,తాడిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి గ్రామాలలో జీపు జాతర ను విజయంవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27 రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి పాద యాత్రలో పాల్గొంటున్నారని, ఇట్టి పాదయాత్ర ఫార్మాసిటీ గ్రామాలనుండి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వస్తున్నట్లు యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నోముల నర్సింహ, శ్రీశైలం, కృష్ణ, నర్సింహ, బుడ్డీరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 20): గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు నియోజకవర్గం ఇంచార్జీ రామస్వామి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్లలోని సర్వే నెం.75లో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు.ఎండకు ఎండుతూ వానాకు తడుస్తూ చలికి వణుకుతూ జీవితాలు గడుపుతున్న నిరుపేదలకు మంచినీటి, కరెంట్ సౌకర్యం, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆరు గ్యారంటిలను తప్పకుండా అమలు చేయాలని, రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. మహిళలకు రూ.2500 ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు అంజయ్య, మక్బుల్, మంజుల, వడ్ల సత్యనారాయణ, సుగుణమ్మ, రమదేవి, పెంటయ్య, శ్రీకాంత్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుని సన్మానించిన నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 20): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పత్తంగి రాజగోపాల్‌గౌడ్‌ను గురువారం చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... జిల్లాలో బీజేపీని పటిష్టపరుస్తానని, రానున్న స్థానిక సంస్థల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధిక స్థానాల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, జయశంకర్, ఆశోక్, ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, భార్గవ్‌రెడ్డి, రఘు, ప్రకాష్, సాయి, గోవర్దన్ తదితరులు ఉన్నారు.



# దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి భారతమ్మ పార్థివదేహానికి నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి దొడ్డి భారతమ్మ పరమావధించారు. వారి పార్థివదేహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.. భారతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు భారతమ్మ పార్థివ దేవానికి నివాళులు అర్పించారు.

# కిడ్స్ క్లబ్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్మాస్ గూడ మధురా నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్స్ క్లబ్ ప్లే స్కూల్ ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా బడంగ్పేట్ వాస్తవ్యులు దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి దొడ్డి భారతమ్మ మృతి చెందిన విషయం తీసుకొని మృతి దేవానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, చిగిరింత భాగ్యలక్ష్మి, ఎదుల్ల ప్రతా ప్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, రంజిత్ రెడ్డి, గిరి ముదిరాజ్, నిర్వాహకులు సైదేశ్వర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధ ఆశ్రమన్ని సందర్శించిన లేడీ ఆఘోరీ నాగసాధు



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నిర్వహిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను తెలుసుకొని లేడీ ఆఘోరి నాగసాధు ఆశ్రమాన్ని గురువారం సందర్శించారు.ఆశ్రమంలోని శ్రీశ్రీశ్రీ సహస్ర లింగేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో పూజలు నిర్వహించి ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నటువంటి మానసిక వికలాంగుల బాగోగులను తెలుకొని ఆశ్రమవాసుల సహాయార్థానికి క్వింటాల్ బియ్యం,పండ్ల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఇంత మంది అనాధ,మానసిక వికలాంగులకు అన్ని తానై సేవా కార్యక్రమలు నిర్వహించడం గొప్పవిషయమని అనాధలకు సేవాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఇలాంటి వారికి సేవా చేయడం భగవంతుని సేవాతో సమానమని వారు అన్నారు.

# నేటి నుండి పదో తరగతి పరీక్షలు...

- పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి సూచన
- సీసీ కెమెరాల నిఘూలో పది పరీక్షలు
- మండల విద్యాధికారి నర్సింగ్ రావు




పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 20): నేడు (శుక్రవారం) నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు తెలియచేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యో వరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుల్లో ఉంటుందన్నారు. మండలంలో పది ఉన్నత పాఠశాలలు, ఒకటి కేజీబీఎస్‌తో సహ మొత్తం 11 పాఠశాలల నుండి 532 మంది విద్యార్థిణి, విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. పరీక్షలు సీసీ కె మెరాల నిఘులో జరుగుతాయన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలల్లో సరిపడ్డ ఫర్నీచర్, తాగునీరు, వాష్‌రూమ్‌లు కనీస మౌళిక వసతులు



కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాతంగా పరీక్షలు రాయలని సూచించారు. ఉదయం 8.30 నిమిషాలకే పరీక్ష కేంద్రాలకు ఓత్తిడి కాకుండా చేరుకోవాలన్నారు. గత సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్, ఎలక్ట్రానికల్ పరికరాలు నిషేదించడం జరిగిందన్నారు. పరీక్ష విధులకు హజరయ్యో సిబ్బంది కూడ ఈ ఆదేశాలు వర్తింపకలు గుతాయన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రతగ పాటించాలని కోరారు.

★ మూడు సెంటర్‌లు ఏర్పాటు ...

పెద్దేముల్ మండలంలో 532 మంది విద్యార్థులకు మూడు పరీక్ష సెంటర్‌లు ప్రభుతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలల్లో 196 మంది విద్యార్థులు, జడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలల్లో - 162 మంది ,మంబాపూర్ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలల్లో 174 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. మండలానికి ముగ్గురు ఛీఫ్ సూపర్‌డెంట్‌లు, ముగ్గురు డిపార్ట్ మెంట్ ఆఫీసర్‌లు, ప్రతి పరీక్ష కేంద్రంకు ఓ సిట్టింగ్ స్కాడ్ నియమితులైనట్లు ఎంఈఓ నర్సింగ్ రావు వివరించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను కూడ మూయించడం జరుగుతుందన్నారు. నిబందనలకు ఎవరైన ఉల్లంగిస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేటి నుండి పరీక్షకు హజరు కానున్న విద్యార్థులకు ఎంఈఓ నర్సింగ్ రావు ఆల్‌ది బెస్ట్ చెప్పారు.

# నేటి నుండి పది పరీక్షలు ప్రారంభం...

- **21** నుండి ఏప్రిల్ **02** వరకు
- ఉదయం **9:30** నుండి **12:30** గంటల వరకు పరీక్ష
- కోటపల్లి సెంటర్‌లలో పరీక్ష రాయనున్న **187** మంది విద్యార్థులు
- మండల విద్యాధికారి చంద్రప్ప

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 20):2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖ అధికారి చంద్రప్ప ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి విద్యా శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో మండలంలోని 06 జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల నుండి 187 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారన్నారు. ఇందులో జెడ్పిహెచ్‌ఎస్ కోటపల్లి పాఠశాల నుండి 68, రాంపూర్ పాఠశాల నుండి 16, ఎన్నారం పాఠశాల నుండి 03, బార్వాద్ పాఠశాల నుండి 28 (తెలుగు మీడియం 24,,ఇంగ్లీష్ మీడియం 04),



**10** పరీక్షల సిద్ధంపై సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రప్ప.

మోతుకు పల్లి పాఠశాల నుండి 27, కోటపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నుండి 45 విద్యార్థినిలు ఈ పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,శ్రీనివాస్ ,మండల అభివృద్ధి అధికారి డానియల్ పరిశీలించడం జరిగింది. చీప్ సూపర్డెంట్ శంకర్ ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ హరిచంద్ర, పోలీస్ డిపార్ట్మెంట్, పోస్టల్,ఎఎన్ఎం,10 మంది ఇనిజులేటర్లు సౌకర్యాలు పక్కా బిల్డింగ్ డ్యూయల్ డెస్క్ సానిటేషన్, త్రాగునీరు ఏర్పాట్లు చేయడం జరిగింది ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం.

# ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి...



కీసర,మేజర్ న్యూస్ (మార్చి,20):మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో ఈటల రాజేందర్ సన్మానించి అభినందనలు తెలిపారు. వేడుకలో మాజీ ఎంపీపీ, మేడ్చల్ బీజేపీ అభ్యర్థి ఎనుగు సుదర్శన్ రెడ్డి, రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శీనివాస్, నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొండ బోయిన నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం తిరువెంగల లక్ష్మీ వేణు, యువ నాయకుడు రాహుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్ చారి, రవీందర్ రెడ్డి, వామన్, సీనియర్ నాయకులు పాల్గొని ఈటలకు శుభాకాంక్షలు తెలిపారు.

★ప్రజాసేవే ధ్యేయం: చంద్రా రెడ్డి, రాహుల్

ఈ సందర్భంగా నాగారం మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ,....ఈటల రాజేందర్ గారు నిజమైన ప్రజానేత. ఆయన ఆరోగ్యంగా ఉండి, మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. ఆయన నాయకత్వంలో మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. అని తెలిపారు. యువ నాయకుడు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ..., యువతకు మార్గదర్శిగా, ప్రజా సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారం చూపే నాయకుడిగా ఈటల గారు నిలిచారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు మేమంతా కలిసి పనిచేస్తాం అని అన్నారు. జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న ఈటల రాజేందర్ తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరింత శక్తిగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.



# ఆదివాసీ సమ్మేళనంలో గిరిజన సంఘం నాయకులు



శిక్షణలో పాల్గొన్న గిరిజన సంఘం నాయకులు

కొడంగల్, మార్చి 20 (మేజర్ న్యూస్): ఈ నెల 18 నుంచి 20 వరకు వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆదివాసీ కార్యకర్తల సమ్మేళన ట్రైబల్ ట్రైనీంగ్ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరిజనులు, ఆదివాసీల చైతన్యం కోసం రాజకీయ శిక్షణ తరగతుల నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణలో గిరిజనులు, ఆదివాసీల చైతన్యం కోసం చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదీవాసి వైస్ చైర్మన్ సుభాష్‌నాయక్, ఆల్ ఇండియా బంజార సేవ సంఘం అధ్యక్షుడు అనిల్‌నాయక్, కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, పాండునాయక్, రూప్లానాయక్, రమేశ్‌నాయక్, బాపల్లి సంతోష్‌నాయక్, మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, రవినాయక్, సంతోష్‌నాయక్, రాములు, మోహన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో అమోదం పొందినందుకు స్పీకర్ జిపికెను సన్మానించిన నాయకులు...



స్పీకర్‌తో నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 20):శాసనసభలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో సహకరించి గురువారం వికారాబాద్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్వీట్ తినిపించారు. అంతకుముందు స్థానిక ఎన్టిఆర్ చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ ప్రెసిండెంట్ సుధాకర్ రెడ్డి, నాయకులు రెడ్యా నాయక్, సంగని జంగయ్య, మల్లేషం, ఆనంద్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని సిద్ధం

- విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి
- ఎస్ గిరి




జడ్పిహెచ్‌ఎస్ అగ్గనూర్ పరీక్ష కేంద్రం

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 20): మండలం పరిధిలో నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం చేశామని మండల విద్యాదికారి రమేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం నాలుగు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. యాలాల 199, జడ్పీహెచ్‌ఎస్ అగ్గనూర్ 200, గౌతమ్ మోడల్ స్కూల్ 150, రసూల్ పూర్, ప్రతిభ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ నాలుగు పరీక్ష కేంద్రాలలో మొత్తం 691 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రలలో 144 సెక్షన్ ఉంటుందని యాలాల ఎస్ఐ గిరి తెలిపారు, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

# ఈటల రాజేందర్‌కి - ఏనుగు సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు



ఈటెలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

షామిర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 20): తెలంగాణ రాజకీయాల్లో పేద ప్రజల తరపున నిలబడే మరొక సింహస్వప్నం ఈటెల రాజేందర్ రాష్ట్ర అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మునీరాబాద్‌లోని ఆయన గృహంలో భారీ స్థాయిలో కార్యకర్తల సమక్షంలో శుభాకాంక్షలు తెలియ జేశారు. రాజేందర్ కి గజమాలతో సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సుదర్శన్ రెడ్డి, తెలంగాణ సమాజం ఎప్పు డూ నిర్బంధాలకు, నియంతృత్వ పాలనలకు వ్యతిరేకంగా పోరాడిందని, అటువ ంటి సమాజ ధిక్కార స్వరంగా నాటి భారాసా పాలనలో ప్రజల తరపున నిలబడి ప్రశ్నించిన గొంతుక ఈటెల రాజేందర్ దేనని కొనియాడారు. భవిష్యత్ రాజకీ యాల్లో రాజేందర్ నాయకత్వంలో బీజేపీని అధికారంలోకి తెచ్చేలా కాషా య సైనికులు గా పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నాం అని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి



బొమ్రాస్ పేట్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామంలో 20 లక్షల రూపాయలు తో సిఆర్ఆర్ నిధులతో సిసి రోడ్డు పనులకు మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ, పార్టీ నాయకులతో కలిసి సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి సహాయ సహకారాలతో కొడంగల్ నియోజకవర్గం రాష్ట్రంలోనే, ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు భారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధినీ పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం, గ్రామలోని అంతర్గత సిసి రోడ్డులు, డ్రైనేజీలు టైగర్ అభివృద్ధి పనులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వెంకట్రాములగౌడ్, దేశ నాయక్, చంద్రప్ప, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యానికి బానిసై చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

దోమ, మేజర్ న్యూస్ (మార్చి 20): మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వడ్డే వెంకటయ్య కూలి పనిచేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మద్యానికి బానిసై నిత్యం తాగి వచ్చి భార్య లక్ష్మితో గొడవ పడేవాడు. దీంతో భార్య లక్ష్మి పుట్టింటికి వెళ్ళిపోయింది. మనస్థాపంతో వెంకటయ్య ఊరి చివరన కానుగు చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారు. మృతుని తల్లి కిష్టమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై ఆనంద్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# టీఎన్జీఓ డైరీని ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



డైరీని ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 20): తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం డైరీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష- కార్యదర్శులు శివకుమార్, అజ్మత్ ఆధ్వర్యంలో స్పీకర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె మధుకర్ రెడ్డి, కార్యదర్శి ఎన్ ఎం రామ్ విహార్, మల్లేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అధ్యక్షులు రమేష్ ,అసోసియేట్ అధ్యక్షులు ఎం వేమ రెడ్డి, ట్రెజరీ ఆ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నేడు 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్



దోమ,మేజర్‌న్యూస్ (మార్చి 20): దోమ మండల యూత్ అధ్యక్షులు జి. శ్రీకాంత్ రెడ్డిప్రజా పాలనలో పదవ తరగతి నేడు పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు విద్యార్థులందరూ సకలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోండిఎటువంటి ఒత్తిడి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్ష రాయండితల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ముందుకు వెళ్లాలని కోరుకుంటూ దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు.

# 10 పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

- సిఐ వెంకట్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20): నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని మోమిన్ పేట సిఐ వెంకట్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదన్నారు. ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిఐ తెలిపారు ఈ నేపథ్యంలో ప్రజలు, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్
- ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 20): విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని చేన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్తో పాటు మన్నెగూడ జిల్లా పరిషత్ హై స్కూల్, చేన్గొముల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో వెళ్లాలని సూచించారు ముఖ్యంగా హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్,స్కేల్,రబ్బరు తదితర సామాగ్రిని మరువద్దని అన్నారు. సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందుగానే వెళ్లాలన్నారు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

## బొంపల్లి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 20): రాష్టంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఏఐ డిజిటల్ భోదన తరగతులకు సంభందించిన విద్యార్థులు నేర్చుకున్న అంశాలను, వారి స్థాయిలను తెలియజేస్తూ వారు సాధించిన ప్రగతి పత్రాలను మండల పరిషత్ ప్రాతమిక పాఠశాల బొంపల్లి లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి వెంకట్, ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు. స్వప్న, జరిన బేగం, వెంకటయ్య, సీఆర్ పీ వెంకటేష్ తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.